ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 29 | మార్చి | 2025 | పేజీలు: 4

## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశం

పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు




2

# ఉగ్రభానుడు

## దంచికొడుతున్న ఎండలు



**ఎల్లారెడ్డి మార్చి-28(ప్రజా జ్యోతి)** తెలుగు రాష్ట్రాల్లో ఎండలు దహించివేస్తున్నాయి. సాధారణంగా మే నెలలో కనిపించే భయంకరమైన ఎండలు ఈసారి మార్చిలోనే ప్రజలను కాలిపోయేలా చేస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతుండగా, వడగాల్పులు విపరీతంగా వీచి జనాలను ఇబ్బంది పెడుతున్నాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 41 డిగ్రీల పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వగా, మధ్యాహ్నం వేళ బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేస్తూ, ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచిస్తోంది. వేడి గాలుల ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కువగా నీరు తాగాలని, అనవసరంగా ఎండలో తిరగవద్దని సూచనలు ఇస్తోంది.ఉదయం 11 గంటల నుంచే

..మిగతా 2లో



### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి

# పాలాభిషేకం

### గోరు బోలి (లంబాడా) భాషకు గుర్తింపునివ్వడం

### తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా, బంజారా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మోతిసింగ్ నాయక్, మోతిరాం నాయక్, కామారెడ్డి జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్, లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్, బంజారా సేవా సంఘం కామారెడ్డి జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు సురేందర్ రాథోడ్ ల నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలభిషేకం చేయడం జరిగిందనీ నాయకులు పేర్కొన్నారు. అలాగే జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి బంజారా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భాషా పరిరక్షణలో మరో కీలక ముందడుగు అని వారి పేర్కొన్నారు. ఇది లంబాడా

..మిగతా 3లో

# బిజెపి శ్రేణులు జమిలి ఎన్నికలపై దృష్టి సారించాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29. భారతీయ జనతాపార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆద్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ దృష్టి కోణం అంశంపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ అధ్యక్షతన వర్క్ షాప్ కె వి ఎస్ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.జమిలి ఎన్నికలపై ప్రజలకు ఏలాంటి అపోహలు అవసరం లేదని నరేంద్ర మోది నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏ పని చేసినా అది భారత దేశ అభ్యున్నతికి సహకరించేల ఉంటుందని గత 10 ఏళ్లలో కేంద్రంలోని ప్రభుత్వం అనేక విప్లవాత్మక పథకాల ద్వారా భారత్ ను ఆర్థికంగా ఎంతో పురోగతి వైపు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలుసని అదే



పంథాలో ఒకే దేశం ఒకే ఎన్నిక కావచ్చు, వక్ఫ్ బిల్లు కావచ్చు పార్లమెంట్ స్థానాల పునర్విభజన కావచ్చు ఏది చేసినా అది దేశం మొత్తం ప్రజలకు కుల, మత ప్రాంతాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడటమే బీజేపీ సిద్ధాంతం అని అన్నారు.



సగం సగం అవగాహనతో కొంత మంది ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల మధ్యలో ఉంటూ అవగాహన కల్పిస్తూ దొంగ నాటకాలు ఆడే వారికి బుద్ధి చెప్పాలని అన్నారు.



## సామాజిక అంశాల సమాహారం పద్య దర్శిని

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** సామాజిక అంశాల పై పద్యాల ద్వారా పరిష్కార మార్గాన్ని కోరే విధం గా రాసిన పుస్తకం లో అనేక చమక్కు ల తో ఆలోచించే విధం గా గంగా ప్రసాద్ రచన లో ఎన్నో పద్యాలున్నాయని ప్రముఖ కాలమిస్ట్ రచయిత జి. లచ్చయ్య అన్నారు. ప్రముఖ సంఘ సేవకులు పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ కవి రచయిత గంగప్రసాద్ ఉపాధ్యాయులుగా కవి గా రాణిస్తూ పద్య రచన లో ఎన్నో మెలుకువలు పాటిస్తున్నారని ఛందస్సు లో ఆరి తేరి మంచి కవి గా రచనలు చేస్తున్నారని అన్నారు. నమిలి కొండ సునీత ఈ పుస్తకాన్ని సమీక్షిస్తూ పద్యాల్లో ఉన్న చందస్సును చాలా గొప్పగా ఈ పుస్తకంలో ఉపయోగించారు అన్నారు. తెరవే జిల్లా అధ్యక్షులు గఫూర్ శిక్షక్ మాట్లాడుతూ శాంతి సేవలో ఎన్నో రచనలను అందించిన కవి గంగా ప్రసాద్ గతంలో అనేక రచనలను అందించారాని అన్నారు. నిత్య చైతన్య శీలిగా అవధానం ప్రక్రియలోని పలు అంశాలపై పద్యస్ఫూర్తి కలిగిన వారుగా పలు సాహితీ అంశాలలో రచించేస్తూ చందు వైవిధ్య ఫలితంగా సమస్య పురాణాలు చేసిన తీరు ఎంతో ఆకట్టుకున్నదని పలువురు కవులు అభిప్రాయపడ్డారు. ప్రముఖ కవి, రచయిత సూరారం శంకర్ మాట్లాడుతూ పది రచనలు వారి చేరిన వారిగా గంగ ప్రసాద్ పర్యదర్శిని పుస్తకంలో తన ప్రతిభను చూపారని అన్నారు. మధ్యదర్శిని పుస్తకం సాహిత్య సాంస్కృతిక సమాహారంగా ప్రసహృదయాలను ఆకట్టుకుంటున్న దని ఎంతో ప్రతిభతో కూడుకున్న ఉపాధ్యాయ మెలుకువలు ఈ పుస్తకంలో కనిపిస్తాయని మంద పీతాంబర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాల మిస్టర్ లచ్చయ్య , సూరారం శంకర్ , మంద పీతాంబర్ , నాగభూషణం , మోహనరాజ్ ,రామచంద్రం, సునీత , కాశ నర్సయ్య తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో తమ కవిత గానాలను చేశారు. పలువురు కవులు తమ కవిత గానాలను అందించగా వారిని సన్మానించడం జరిగిందనీ తెనాలి జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షకన్నారు.



## జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలి

### బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 28** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు మంత్రి పదవి ఇవ్వాలని బిచ్కుంద మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత ప్రభాకర్ రెడ్డి ఓ ప్రకటనలో మాట్లాడారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యేకు మంత్రిగా స్థానం కల్పించాలని వారు కోరారు. జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా లక్ష్మీ కాంతారావు గెలిచిన 15 నెలల్లోనే నియోజ కవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు సరైన రీతిలో అమలు చేశారు ఆన్నారు. ఇప్పటివరకు వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గంలో 95 కోట్ల పైచిలుకు నిధులు సిసి రోడ్ల కోసమే మంజూరు చేయించి పనులు జరిగేలా చూస్తున్నారని అన్నారు. పరిపాలన పట్ల పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు మంత్రి పదవి ఇస్తే వెనుకబడిన నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరింత అభివృద్ధి జరుగు తుందని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# ఉగ్రభానుడు

మొదటి పేజీ తరువాయి...



ఎండ తీవ్రత పెరుగుతుండటంతో రోడ్లపై జన సంచారం తగ్గిపోయింది. ఇటు జిల్లాలోను అదే స్థాయిలో ఎండలు మండిపోతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వడగాల్పుల ప్రభావంతో ఒంటిపై నీరసం, డీహైడ్రేషన్ సమస్యలు పెరుగుతుండటంతో వైద్యులు, ఆరోగ్య నిపుణులు ప్రజలకు పలు సూచనలు అందిస్తున్నారు.

### వడదెబ్బ నుంచి రక్షించుకోవాలి

వడదెబ్బబారిన పడకుండా ప్రజలు తమను తాము రక్షించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. శరీరంలో ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవాలని చెబుతున్నారు. వేడి వాతావరణం తట్టుకోలేని వారు బయటకు వెళ్లకుండా ఇంటిదగ్గరే ఉండాలని సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా కలుషిత ఆహారానికి దూరంగా ఉండాలని, సాధ్యమైనంత వరకు నీడపట్టున ఉండాలని చెబుతున్నారు.

### పొంచి ఉన్న వ్యాధులు

ఎండలు ముదురుతున్నాయి. పిల్లల ఆరోగ్య సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోని పక్షంలో ఇబ్బందుల పాలయ్యే అవకాశం ఉంది. పిల్లలతో పాటు పెద్దలు కూడా ఎండల వల్ల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఎండలో తిరగడం వల్ల వడదెబ్బకు గురవుతారు. ఆకస్మికంగా పెరిగే ఉష్ణోగ్రత వల్ల జ్వరం బారిన పడతారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలకు చికెన్‌పాక్స్ సోకుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. కల్తీనూనె,కలుషిత నీటి వల్ల పచ్చకామెర్లు, డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఎండకాలంలో హిటోపెరాక్సియా జ్వరం ఎక్కువగా ప్రబలుతుందని వైద్య నిపుణులు చెబుతున్నా రు. వేసవిలో వడగాలులు తీవ్రంగా వీస్తాయి. ఈ కారణంగా జ్వరం బారిన పడే అవకాశంఎక్కువగా ఉంటుంది.

### హిట్ పెరాక్సియా లక్షణాలు

ఒంట్లో ఆకస్మికంగా ఉష్ణోగ్రత పెరగడం వల్ల జ్వరం వస్తుంది. కండ్లు మండడం తలనొప్పి..తల తిరగడం, మూత్రంలో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి.

పచ్చకామెర్లు

కల్తీ నూనె, కలుషిత నీరు, ఆహారం వల్ల పచ్చకామెర్ల వ్యాధి బారిన పడతారు. కల్తీ నూనెలతో తయారు చేసిన వంటకాలను తినడం, అపరిశుభ్రంగా ఉన్న హెూటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోని ఆహార పదార్థాలు తినడం వల్ల పచ్చకామెర్ల వ్యాధి వస్తుంది. తద్వారా కలేయం దెబ్బతిని ఆకలి సన్నగిల్లుతుంది. ఈ వ్యాధి బారిన పడిన వెంటనే చికిత్స చేయించుకోవాలి లేకపోతే ఒక్కోసారి ప్రాణాపాయ స్థితి కూడా ఏర్పడవచ్చు.

### అతిసార వ్యాధి

వేసవిలో అతిసార వ్యాధి కూడా తీవ్రంగా ప్రబలే అవకాశం ఉంది. ఆహార పదార్థాలు, నీరు కలుషితం కావడం వల్ల అతిసార వ్యాధి బారిన పడే అవకాశం ఉంది. బ్యాక్టీరియా, ఫంగస్ కారణంగా ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉంది.

### పిల్లలు జాగ్రత్త

వేసవి సెలవులు కావడంతో చిన్నారులు బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు చిన్నారులు ప్రమాదాల బారినపడే అవకాశం ఉంది. ఈత కోసం గ్రామానికి సమీపంలోని చెరువులు, బావుల వద్దకు వెళ్లి ప్రాణాల మీదికి కొనితెచ్చుకోవచ్చని, పిల్లలను గమనిస్తూ ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

### జాగ్రత్తలు ఇవే..

నీటిశాతం ఎక్కువగా ఉన్న పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. వాటర్‌మిలన్, తర్బూజ మధ్యాహ్నం సమయంలో తింటే మంచిది.

శీతల పానీయాలు, అధికంగా షుగర్‌తో కూడిన జ్యూస్‌లు తక్కువగా తీసుకోవాలి.

నీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు తాగాలి.

రోజుకు ఎనిమిది లీటర్ల నీటిని తాగాలి

## పెద్ద కొడపగల్‌లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 28** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పెద్ద కొడపగల్ మండల కేంద్రంలో ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తార్ విందులతో సోదరభావం పెంపొంది, ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్దలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు సాయి రెడ్డి, శ్యామప్ప పటేల్, మల్లప్ప పటేల్, రియాజోద్దీన్, రషీద్, అప్రోరోజ్, నాగు,ప్రకాష్,బసవరాజ్, పండరి,విట్టల్, శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల సమావేశం

### పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ జిల్లాల అభ్యర్థుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో డీసీసీ వ్యవస్థ మరింత పటిష్టత పార్టీలో ఇక కీలక భూమిక పోషించనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం ఇందిరా భవన్.లో 16 రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 8,9 తేదీలలో అహ్మదాబాద్ లో జరగనున్న ఏఐసీసీ సమావేశంలో డీసీసీ పని విధానంపై సమగ్ర చర్చ, డీసీసీ లకు దిశా నిర్దేశం చేసిన ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, కేసి వేణుగోపాల్.. ఇక డీసీసీ లు కేంద్రంగా పార్టీ నిర్మాణం.. ఇకపై టికెట్ల.కేటాయింపులలో డీసీసీ ల నిర్ణయం కీలకం అని డీసీసీల నియామకాలకు పటిష్ట విధానం, కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలను, విధానాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయడం జరిగిందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ పేర్కొన్నారు.

# అవుట్ సోర్సింగ్ నియామకాల్లో అవకతవకలపై కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చిన బాధితులు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29.** ఇటీవల మెడికల్ కాలేజీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల పేరుతో మ్యాన్ పవర్ సొసైటీ అనే ఏజెన్సీ నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో పలు ఉద్యోగాల కోసం కొన్ని వేల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారు. వాటికి సంబంధించిన నియామకాలు పారదర్శకంగా కాకుండా అవినీతి తో ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందనీ, గురువారం నిరుద్యోగులు కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నియామకాలకి సంబంధించి ఎజెన్సీ నిర్వాహకులు అభ్యర్థుల నుండి లక్షల్లో డబ్బులు వసూలు చేసి ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వడం జరిగిందనీ అందులో ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా మెరిట్ లిస్ట్ పెట్టకుండా డబ్బులు ఇచ్చిన అభ్యర్థులకు మాత్రమే రాత్రికి రాత్రి ఫోన్ చేసి ఆర్డర్ కాపీ తీసుకొని వెళ్ళండి అని చెప్పడమైందనీ, ఆర్డర్ కాపీ ఇచ్చిన వాళ్లకంటే ఎంతో మెరుగైన సబ్జెక్ట్, అనుభవం ఉన్న వాళ్ళు వేల మంది ఉన్నారన్నారు.కొంత మంది కి జాబ్ ఆశ చూపి డబ్బులు అడగడం,వాళ్ళు ఉద్యోగం అనే ఆశతో ఎంతో కొంత సర్ది ఇస్తే కూడా అడిగినంత ఇస్తేనే జాబ్ వస్తది లేదంటే లేదు అని దురుసుగా ప్రవర్తించారని పలువురు పేర్కొంటున్నారు. అన్నింటికీ సంబంధించిన పూర్తి ఆధారాలు అభ్యర్థుల వద్ద ఉన్నాయన్నారు. ఈ విషయమై కలెక్టర్ కలెక్టర్కు వినతిపత్రం అందించగా ఆయన పూర్తి విచారణ జరిపి న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,గిరిజన సంఘం అధ్యక్షులు వినోద్ నాయక్, సంజయ్, బాధిత అభ్యర్థులు రఘువరన్, రవి, గణేష్, మమత, గోవర్ధన్, శ్రీకాంత్, సురేష్, రవితేజ, హరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.



# వరి కోతలో జాగ్రత్తలు తీసుకోవాలి

## తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి

**నాగిరెడ్డిపేట్,మార్చి28 (ప్రజాజ్యోతి):** వరి కోత సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి..వరి గింజ పూర్తిగా తయారు అయిన తర్వాతే పంటను కొయ్యాలని తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కర్ర పచ్చిమీద కోయటం వల్ల గింజ నాణ్యత దెబ్బతింటుందని కోతకు 10 రోజుల ముందు నీటిని తప్పనిసరిగా తీసివేయాలి గింజ నాణ్యత, దిగుబడి పెరుగుతుందని వరి కోత సమయంలో వరి కోత మిషన్ ఫ్యాన్ ను 18 -20 ఆర్పియం పెట్టి కోతకోయించాలని హార్వెస్టర్‌తో కోస్తున్నప్పుడు గడ్డిని పరిశీలించి గింజనష్టం ఉంటే మిషన్‌ను సరిచేసిన తర్వాతే కోయాలని రైతులకు సూచించారు.తద్వారా వడ్లల్లో ఉన్న తాలు,పొల్లు అనేది గాలికి కొట్టుకపోవడం వలన వడ్ల నాణ్యత పెరుగుతుందన్నారు .రైతులు పంట కోసిన తర్వాత వడ్లను కుప్ప పోసి అంతే 3 నుండి 4 రోజులు ఉంచకుండా కుప్పపోసిన రోజు గాని తెల్లారు గానీ వెంటనే వడ్లను ఎండ పోయాలి లేనిచో వడ్లు వేడెక్కి గింజ రంగు మారే అవకాశం ఉంటదని అన్నారు.







# జమిలి ఎన్నికలతోనే అభివృద్ధి సాధ్యం

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాక్సాని దత్తురాములు

**నాగిరెడ్డిపేట్, మార్చి 28(ప్రజా జ్యోతి):** జమిలి ఎన్నికలతోనే అభివృద్ధి సాధ్యమని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాక్సాని దత్తురాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఒకే దేశం ఒకే ఎన్నిక పై మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలపై ప్రజలకు ఏలాంటి అపోహలు అవసరం లేదని నరేంద్ర మోది నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏ పని చేసినా అది భారత దేశ అభ్యున్నతికి సహకరించేల ఉంటుందని గత 10 ఏళ్లలో కేంద్రంలోని ప్రభుత్వం అనేక విప్లవాత్మక పథకాల ద్వారా భారత్ ను ఆర్థికంగా ఎంతో పురోగతి వైపు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలుసని అదే పంథాలో ఒకే సారి దేశం మొత్తం ఎన్నికలు నిర్వహించడం వల్ల ఆర్థికంగా ఎంతో ఖర్చు ఆదా అవుతుందని, రాజకీయ పార్టీలకి, పోటీ చేసే అభ్యర్థులకి కూడా ఆర్థికంగా ఖర్చు తో పాటు సమయం వృదా అవ్వదని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అందరూ తీసుకెళ్లాలని దేశ ప్రజలందరూ మద్దతును కూడగట్టాలని ప్రజలకు ఉన్న అపోహలు తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమోహన్ రెడ్డి, హన్మాండ్లు,మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కిషన్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాజా గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, శేఖర్ కృష్ణ, విష్ణు రాజు మల్లేష్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**నాగిరెడ్డిపేట్,మార్చి28 (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి ప్రతీక అని మాల్తుమ్మెద సొసైటీ మాజీచైర్మన్ రామచంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షను విరమింప చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులు నెలరోజుల పాటు ఉపాధిక్ష



సందర్భంగా గత 20 సంవత్సరాలుగా ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నానని ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఆనందాయకమని అన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహా రెడ్డి,శేఖర్,ఇమాం,లక్ష్మణ్ ఠాగూర్ ,గులాం హుస్సేన్,శ్రీరామ్ గౌడ్ ,ఫారూఖ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల కేంద్రానికి ఎమ్మెల్సీ కవిత రాక!

## కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## జన్మదిన వేడుక సందర్భంగా బీఆర్ఎస్ నాయకులతో సమావేశం





**రామారెడ్డి మార్చ్ 28 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇసానపల్లి, రామారెడ్డి గ్రామాలలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి నేడు విచ్చేస్తున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కవిత కార్యక్రమం విజయవంతం చేయడానికి రామారెడ్డి మండల పార్టీ నాయకులు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథరెడ్డి ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పీటిసి పడిగెల రాజేశ్వరరావు, తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు కార్యకర్తలంతా వివిధ గ్రామాల నుంచి తరలి రావాలని, రామారెడ్డి లోని మోడల్ కాలనీ నుంచి ర్యాలీగా గుడి ప్రాంగణం వరకు బైక్ ర్యాలీ తీయడం జరుగుతుందని, అదేవిధంగా కాలభైరవ క్షేత్రంలో ఎమ్మెల్సీ కవిత జన్మదిన సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కామారెడ్డి లో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొంటారని, మొట్ట మొదటి సారిగా రామారెడ్డి వస్తున్న ఎమ్మెల్సీ కవిత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులను కోరడం జరిగింది. దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత కామారెడ్డికి తిరుగు ప్రయాణంలో కార్యకర్త లందరూ పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం విజయవంతం చేయడం కోసం స్థానిక నాయకులు కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగల శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షుడు నారాయణరెడ్డి, కాలభైరవ స్వామి ఆలయ మాజీ చైర్మన్, ఆర్యవైశ్య సత్రం చైర్మన్ గంజి సతీష్ గుప్తా, ఇసన్నపల్లి మాజీ సర్పంచ్ శంకర్, గంగాధర్, రామారెడ్డి మాజీ ఉపసర్పంచ్ పోతునూరి ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు నాయకులు సంతోష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మల్లేష్, జంగం లింగం, కిరణ్ కుమార్ రెడ్డి, లగల మైపాల్, రాజనర్సు, హనుమయ్యల రాజయ్య, బల్దేవ్ అంజయ్య, కట్లకుంట సుధాకర్,కాసర్ల రాజేందర్, లింబాద్రి నాయక్ , గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, మండల సీనియర్ నాయకుడు మల్లేష్, తో పాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి



## డిఎల్పీవో సురేందర్



**నాగిరెడ్డిపేట్,మార్చి28(ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం డివిజనల్ పంచాయితీ అధికారి సురేందర్ సందర్శించి పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సలహాలు,సూచనలు చేసారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు ఏకాగ్రతతో చదవి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే విజయం విజయం సాధించవచ్చని తెలిపారు అనంతరం విద్యార్థులతో కలిసి ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# డబ్బుల కోసం హత్య చేసిన నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

### హత్య వివరాలు వెల్లడించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 29** అతను బతికి ఉంటే డబ్బులు ఇవ్వవలసి వస్తుందన్న ఉద్దేశంతో కారును కొనుగోలు చేసిన వ్యక్తి కారు అమ్మిన వ్యక్తిని చచ్చేవరకు కొట్టడంతో అతని మృతి చెందగా నిందితులను అరెస్టు చేసి రిమాండ్ క పంపడం జరిగిందని కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. దోమకొండ మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన ఈరవేని రమేష్ తన భార్య పేరున ఉన్న మారుతి స్విఫ్ట్ కారును చింతమన్ పల్లి గ్రామానికి చెందిన పల్లె పోచయ్య గత సంవత్సరం డిసెంబర్ నెలలో 3,85,000 రూపాయలకు కొనుగోలు చేశాడని, అప్పటినుంచి ఒకసారి 26300, ఈఎంఐ 13150 రూపాయల చొప్పున మొత్తం 65750 రూపాయలు ఫైనాన్సుకు పోచయ్య చెల్లించాడన్నారు. అనంతరం 1,36,000 రమేష్ కు నగదు ఇచ్చాడని, మిగతా డబ్బులు ఇవ్వాలని పోచయ్యను అడగగా మొత్తం ఫైనాన్స్ క్లియర్ చేసి ఇస్తే మిగతా డబ్బులు ఇస్తానని రమేష్ తో గొడవ పెట్టుకున్నట్లు ఆమె వివరించారు . ఈ నెల 25న రమేష్ తన భార్య అనిత, పోచయ్య ముగ్గురు కలిసి ఫైనాన్స్ క్లియర్ చేసేందుకు కామారెడ్డి ఫైనాన్స్ కు రాగా మొత్తం లక్ష 85 వేలు చెల్లిస్తే ఫైనాన్స్ క్లియర్ అవుతుందని చెప్పడంతో పోచయ్య దానికి ఒప్పుకుని నాలుగైదు రోజుల్లో క్లియర్ చేస్తానని ఒప్పుకున్నాడన్నారు. మళ్ళీ 26 న పోచయ్య వద్దకు వెళ్లిన రమేష్ డబ్బులు తనకే ఇవ్వాలని గోడవపడి వెళ్ళిపోయాడని, గురువారం చింతామన్ పల్లి శివారులో గల తన ఇటుక బట్టి వద్ద కారును నిలిపి బట్టి వద్ద ఉన్న గదిలో పోచయ్య ఫోన్ చూస్తూ ఉండగా తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో కారు ఓపెన్ అయిన శబ్దం వచ్చి పోచయ్య బయటకు వచ్చి చూడగా రమేష్ కారును తీసుకుని వెళ్తున్నాడని, వెంటనే కారును ఆపిన పోచయ్య కారులో ఉన్న రమేష్ ను బయటకు లాగి కాలర్ పట్టుకోగా బట్టిలో పని చేస్తున్న ఒడిస్సాకు చెందిన కూలీలు వచ్చి విడిపించారు. వెంటనే పోచయ్య పక్కనే ఉన్న కర్ర తీసుకుని రమేష్ తలపై బలంగా కొట్టడంతో పడిపోయిన రమేష్ ను ఎలాగైనా చంపాలన్న ఉద్దేశ్యంతో రమేష్ కాళ్ళు చేతులు కట్టేసి పోచయ్య తన అల్లుడు, కూలీలతో కలిసి చచ్చేదాక తీవ్రంగా కొట్టారన్నారు. వెంటనే 100 కు కాల్ చేసి గొడవ జరుగుతుందని చెప్పి అక్కడినుంచి పారిపోయారన్నారు. పోలీసులు, రమేష్ భార్య వచ్చి రమేష్ ను ఆస్పత్రికి తరలిస్తుండగా మధ్యలో మృతి చెందాడని ఏఎస్పీ తెలిపారు. రమేష్ హత్యకు కారణమైన పోచయ్య, అతని అల్లుడు హరీష్, ఇటుక బట్టి కూలీలు రాజ్ కుమార్, రమేష్, బిదేశి నాయక్ లను అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో భిక్కనూర్ సీఐ సంపత్, దోమకొండ ఎస్సై ప్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

మొదటి పేజీ తరువాయి...

భాషాభిమానులకు గొప్ప గర్వకారణం. ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ, భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం అని కొనియాడారు. రాష్ట్రంలో 40 లక్షలు మంది, ఈ దేశంలో 15 కోట్ల మంది బంజారా నాయకులు సంతోషన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా య-ువజన అధ్యక్షుడు ఆనంద్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, మాచా రెడ్డి మండలం అధ్యక్షుడు నౌసిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు సదర్ నాయక్, మోహన్ నాయక్, రాధా కృష్ణ, శంకర్ నాయక్, మాన్ సింగ్ నాయక్, బద్రి నాయక్,మోహిని నాయక్, సతీష్ నాయక్ బంజారా నాయకులు పాల్గొన్నారు.